మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 18 జనవరి 2024 పేజీలు 8




## తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన

# అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన

- అధికారులు తమ శాఖల పనితీరును మెరుగుపర్చుకోవాలి
- గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపించే విధంగా అధికారుల పనితీరు ఉండాలి
- ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా బాధ్యతలు తీసుకోవాలి
- ప్రభుత్వ అధికారులు తమ శాఖకు సంబంధించిన రిపోర్టులు వాస్తవికంగా ఉండాలి
- రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమం లో అసువులు బారిన అమర ఉద్యమ వీరుల ఆకాంక్ష లకు అనుగుణంగా సుపారిపాలన సాగాలని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ప్రభుత్వ శాఖల పై మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు తమ శాఖల తీరు మెరుగు పరుచు కోవాలన్నారు. ప్రభుత్వ ఆదాయనికి గండి పడకుండా, ప్రభుత్వ భూములు ఖబ్జా కాకుండా అధికారులు బాధ్యత లు తీసుకోవాలన్నా రు. ప్రభుత్వ అధికారులు తమ శాఖకు సంబంధించిన నివేదికలు వాస్తవికంగా ఉండాలని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు సంఘటితమై ఉద్యమించడం వల్ల , అమరుల త్యాగాల పునాదులపై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. శాంతి యుతంగా ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించుకుని ప్రపంచానికి, దేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదర్శంగా నిలిచారని, కానీ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్లలో అనుకున్న ప్రగతిని సాధించలేక పోయామన్నారు. అన్ని రంగాల్లో పురోగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగలేదని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ఆలోచన విధానంలో, పని విధానంలో, భాధ్యతలు నిర్వర్తించడంలో స్పష్టమైన మార్పు కనబడే విధంగా అధికారులు ప్రజలకు గౌరవం, ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయం చేకూర్చాలని జిల్లా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజా సేవకులం మాత్రమే అనే విషయాన్ని గుర్తించాలన్నారు. సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా మసలుకోవాలని హితవు పలికారు. అంతిమంగా ప్రజల చేత శేభాష్ అనిపించుకునేలా అధికారులు పని తీరు ఉండాలని చెప్పారు. మిషన్ భగీరథ పై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అధికారులు ఇస్తున్న లెక్కలకు క్షేత్రస్థాయిలో ఉన్న లెక్కలకు పొంతన లేదని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. ఏజెన్సీకి మిషన్ భగీరథ బిల్లులు ఇచ్చేముందు పంచాయతీ సెక్రటరీ లు, సర్పంచ్ ల సంతకాలు మాత్రమే కాకుండా గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులతో సైతం సంతకాలు తీసుకోవాలని సూచించారు. మరో పది రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని ఆలోగా తప్పుడు నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అంశాల పై చర్చ నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నివేదికను వినిపించారు. ధరణి లో ఇప్పటి వరకు 26900 దరఖాస్తులు వచ్చాయని అందులో ఇప్పటి వరకు 23 వేల పై చిలుకు దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మరో 3500 దరఖాస్తులు ఆయా కారణాల వల్ల పెండింగ్ లో ఉన్నట్లు చెప్పారు. స్పందించిన మంత్రి జూపల్లి ఇప్పటి వరకు కబ్జా అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గనులు మరియు భూగర్భ శాఖకు సంబంధించి జిల్లాలో ఎన్ని మైన్స్ లు ఉన్నాయి, వాటికి సంబంధించిన ఖనిజాలు ఎక్కడ వినియోగించారు, వచ్చిన ఆదాయం ఎంత, ఆదాయం ఎక్కడ వినియోగించారు అనే పూర్తి నివేదికను వాస్తవికతతో

మిగతా 2లో

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్ :** పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలనీ , తహసిల్దార్లు ప్రభుత్వ భూములను గుర్తించి లిస్టు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ తహసిల్దార్లకు ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు సుపరింతెన్డేట్లు మరియు అన్ని మండలాల తహసిల్దర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో ధరణి, భూసేకరణ, ఓటరు జాబితా, భారత్ మాల (ఎన్.హెచ్.ఐ) తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి రెవెన్యూ సంబందిత దరఖాస్తులపై వెంటనే పరిష్కర చర్యలు చేపట్టాలన్నారు. అన్ని మండలాల వారిగా సంబందిత తహసిల్దర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని మండలాలో ధరణి కి సంబంధించిన దరఖాస్తులు ఎన్ని పూర్తి అయ్యాయని, ఎన్ని పెండింగ్ లో ఉన్నయని, వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పూర్తి చేసినవి ఎన్ని, ఇంకా చేయాల్సినవి ఎన్ని, మండలం వారిగా రిపోర్ట్ ఇవ్వాలని, ఓటరు జాబితా కు సంబంధించి ఫార్మ్ 6,7, 8 కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. బి ఎల్ ఓ ల తో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి డేటా ఇవ్వాలన్నారు. ఇనాము భూములకు సంబంధించి పూర్తి అవగాహన

మిగతా 2లో

## పియూలో డిజిటల్ మార్కెటింగ్ పై జాతీయ సదస్సు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్శిటీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం 'డిజిటల్ మార్కెటింగ్ మరియు మానవవనరులు – ఫైనాన్స్ సేవలపై దాని ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. జనవరి 29 నుండి 30 వరకు సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎం ఎల్ ఎ యెన్నం శ్రీనివాస్ రెడ్డి రెండు రోజుల జాతీయ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరవుతారాని తెలిపారు. 100కు పైగా పేపర్‌లు వచ్చాయి. 300 మంది విద్యావేత్తలు మరియు వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణ పట్ల పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె గిరిజా మంగతాయారు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ మరియు వ్యాపార నిర్వహణ సిబ్బందిని అభినందించారు.

## అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అన్ని రకాల పనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబధిత శాఖల అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం కానీ వాటి గురించి పక్కన పెడితే నిర్మాణ పురోభివృద్ధి లో ఉన్న పనులను కాంట్రాక్టర్లు ఆపేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మారిందని, కొన్ని శాఖల్లో ఇంకా మాజీ ముఖ్యమంత్రి చిత్ర పటాలు వేసుకొని ఉన్నారని, వాటిని మార్చల్సిందిగా సూచించారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల నుండి కుడి కాలువ ద్వారా యదావిధిగా నీరు పారుతుందని, ఎడమ కాలువకు మాత్రం ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. మక్తల్ నియోజక వర్గంలో ప్రస్తుత పంటకు కనీసం రెండు తడులకు సాగు నీరు అందించే విధంగా అధికారులను ఆదేశించాలని మంత్రిని కోరారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ అధికారులు తమ నివేదికలను వాస్తవిక దృక్పథం తో రూపొందించి ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు, అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

కలిగి ఉండాలని, మండలం వారిగా తహసిల్దార్ల స్తాయి లో పెండింగ్ ఉన్న సమస్యలపై ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క దరకాస్తు పై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఒక ఫార్మాట్ లో ఇవ్వాలని అన్నారు. జీఎల్ఎం సక్సేషన్, మ్యుటేషన్ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. భారత్ మాల రహదారి నిర్మాణ కార్యక్రమం లో భాగంగా భూములకు సంబంధించిన పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, ఆర్.డి.ఓ చంద్రకళ ,ఎ.ఓ వీరబద్రప్ప, అన్ని మండలాల తాహసిల్దారులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఉప సర్పంచ్ నీలి నరసింహులు, అఖిల్, పసి, రఫీ, సూర్య విలేకరి యాకూబ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులకు ఘన నివాళి



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని అన్నారం గ్రామ సమీపంలో నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దావాజి పల్లి గ్రామానికి చెందిన గడ్డం రాంబాబు, గడ్డం శివ ల చిత్రపటాలకు బుధవారం దావాజీ పల్లి గ్రామంలో మండల బిఆర్ఎస్ నాయకులు యుగంధర్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడం వారి కుటుంబాలకు తీరని లోటు అన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు జాగ్రత్తలను పాటించాలని, పోలీసులు సూచించిన విధంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు, ఈ సందర్భంగా మృతి చెందిన యువకుల కుటుంబాలను ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కంచుపాడు సర్పంచ్ శేషన్ గౌడు, రేషన్ డీలర్ రాజు గ్రామస్తులు గడ్డం కొండయ్య, రమేష్, కృష్ణ, శివ, నాగరాజు, నరసింహ, నాగమ్మ, లాలమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

## కర్ణాటక మాజీ స్పీకర్‌ను సన్మానించిన సంపత్ కుమార్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని బుధవారం రోజు గ్రీన్ పార్క్ హెూటల్ నందు కర్ణాటక మాజీ స్పీకర్ కె.ఆర్ .రమేష్ కుమార్ ను ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి ఎం డి ఫిరోజ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పాండురంగరాజు సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను పురవీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పుర ప్రముఖులు భక్తులు పూజలు నిర్వహించి భజనలు చేస్తూ పురవీధుల గుండా తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేస్తుండగా మహిళలు భక్తులు అయోధ్య నుండి అక్షంతలు తెచ్చిన రథానికి మంగళహారతులు పలుకుతూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ వేముల శిరీష వెంకటేశ్వరరావు యుగంధర్ రావు పుప్పాల రామస్వామి పర్వతాలు బద్దులకృష్ణయ్య వడ్ల కృష్ణయ్య మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడైన ధర్మరాజు జన్మదినం వేడుకలను బుధవారం రోజు అల్లంపూర్ లోని తెలంగాణ హరిత టూరిజం లో కాంగ్రెస్ కార్యకర్తల మధ్యలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ధర్మరాజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం చాలా అదృష్టమని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని అల్లంపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న ఏకైక శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి పాదాల నుండి ప్రారంభమైన ఉద్యమంలో ఉద్యమకారుడైన కాంగ్రెస్ నాయకుడు ధర్మరాజు పాల్గొనడం అల్లంపూర్ నుండి ఉద్యమ నాయకునిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న నాయకుడు ధర్మరాజు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మల్లెపూవు శేఖర్ నరసింహ బాబు నాయుడు ఉదయ్ దేరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లిలో కొనసాగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం బుధవారం కొనసాగింది. గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు నిహారిక లారెన్స్ ఎస్బిఐ మేనేజర్ పవన్ కుమార్ లు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా కళాజాత బృందం ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ క్షయవ్యాధి, ఆయుష మాన్ భారత్ హెల్త్ కార్డు వలన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య భీమ సదుపాయం, అసంక్రామిక వ్యాధులపైన డాక్టర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రామయ్య, ఆరోగ్యవిస్తరణ అధికారి శ్రీనివాస్ కొండా, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీలక్ష్మి రాంచందర్, పంచాయతీ కార్యదర్శి సరిత ,మండలఆరోగ్యమిత్ర గోవింద్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాలంపాడు గ్రామానికి చెందిన వ్యక్తిని అపహరించిన రాయలసీమ మద్యం ప్రియులు

### - ఆలూరుకు తరలి వెళ్లిన ర్యాలంపాడు గ్రామస్తులు - అలంపూర్ ఎస్ఐ చెరువుతో బాధితుడు క్షేమం

### - ఒక ప్రాణాన్ని కాపాడిన అలంపూర్ ఎస్సై





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రేలంపాడు గ్రామానికి చెందిన గొల్ల బాలాజీ అనే వ్యక్తిని ఆలూరు గ్రామానికి చెందిన నలుగురు ఒక కారులో ంహరించుకొని వెళ్లి ఆలూరు గ్రామంలో ఒక గుర్తు తెలియని ప్రదేశంలో బంధించి నానా ఇబ్బందులు పెట్టారని బుధవారం రోజు అల్లంపూర్ మండలం రేలంపాడు గ్రామానికి చెందిన దాదాపు 70 మంది ప్రజలు ఆ గ్రామానికి తరలి వెళ్లారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లంపూర్ ఎస్సై రమేష్ తన సిబ్బందితో ఆలూరు గ్రామానికి చేరుకొని ర్యాలంపాడు గ్రామానికి చెందిన గొల్ల బాలాజీని ఆ గ్రామంలో గుర్తించి అల్లంపూర్ పోలీస్ స్టేషన్ కు క్షేమంగా తీసుకువచ్చారు అని గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆలూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అతనిపై దాడి చేసి ఒక కారులో ఆలూరు కు తీసుకువెళ్లడంతో సమస్యను అలంపూర్ పోలీస్ స్టేషన్ కు ర్యాలంపాడు గ్రామానికి చెందిన కొంతమంది సమాచారం ఇవ్వడంతో స్పందించిన అల్లంపూర్ ఎస్సై రమేష్ వెంటనే ఆలూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి అలంపూర్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు.

సూర్య
www.suryaa.com



# ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. హిందువులకు ముఖ్యమైన పండుగలు సంక్రాంతి పండగ దీనినే పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటిరోజు భోగి పండుగ భోగి మంటలు వేయడం, రెండవ రోజు సంక్రాంతి దైవ కార్యక్రమాలు నిర్వహించడం. మూడవది కనుమ పండుగ ను. పశువుల పండగ ను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. సంక్రాంతి రైతులకు అండగా ఉండి తమ పొలాలలో వ్యవసాయానికి సహకారం అందించిన పశువులకు ఆరోజు శుభ్రంగా స్నానాలు చేయించి కుంకుమ బొట్లు అలంకరించి వాటికి ఇష్టమైన ఆహారాన్ని తినిపిస్తారు. ఈ మూడు రోజులు కలిపి పెద్ద పండుగగా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు చేరుకొని బంధువులు రావడం పిల్లలు రావడం అందరూ కలిసి ఎంతో వినోదంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి పండుగను సంతోషంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామాలలో వేడుకలు జరుపుకోవాలని ఆటలు ఆడుకోవడం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం మొదలైనవి బంధువులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త కొత్త వారి మధ్య





కొత్త కొత్తగా బట్టలు ధరించి కొత్త వారిని పరిచయాలు చేసుకుంటూ. ఎంతో ఆనందాన్ని పంచుకుంటారు .మూడు రోజులపాటు ప్రతి గ్రామంలో కూడా జనంతో నిండిపోయి .కులాహలంగా కార్యక్రమాలను జరుపుకుంటారు .ఈ పండుగకు చేసిన ప్రత్యేకమైన తిను బండారాలను ఒక్కరూ పంచుకుంటూ నోర్లు తీపి చేసుకుంటారు.వారి యొక్క జీవిత విషయాలని తెలుసుకుంటారు. అందులో భాగంగానే గ్రామాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. అలాగే యువత ఎక్కువగా ఆట పోటీల్లో నిమగ్నమై ఆసక్తికరమైన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈ మూడు రోజుల పండుగను ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. ముఖ్యంగా మహిళలు రంగురంగులతో ముగ్గులను వేస్తూ ఎంతో సంతోష వ్యక్తం చేస్తారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ శివానంద చారి, మరియు ఉప సర్పంచ్ నీలి నరసింహులు, గుముడాల రవి కుటుంబ సభ్యులతో తమ స్వగృహంలో సంక్రాంతి ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### - ఎల్ఓసి లెటర్ అందజేసిన మంత్రి జూపల్లి

**పానగల్ (మేజర్ న్యూస్):** కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎవరికి ఆపద వచ్చినా రాజకీయాలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పానగల్ మండలంలోని కదిరేపాడు గ్రామానికి చెందిన విరపాగ నాగమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన రూ. 2.50లక్షల ఎల్ ఓ సి లెటర్ ను బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు, సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు, వీరపాగ నాగమ్మ వైద్యం కోసం ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు నాయకులు గోవర్ధన్ సాగర్ ముంతా భాస్కర్ యాదవ్ పుల్లారావు కదిరేపాడు సర్పంచ్ విభూది లక్ష్మయ్య మాజీ సర్పంచ్ రామకృష్ణ యువ నాయకులు  జయరాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల తరపున హామీ

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్ గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల తరపున న్యాయం కోసం పాటు పడతానని నవపేట్ మండలంలోని ఎంతమంది డీడీలు కట్టింద్రు మీరందరూ మీ డీడీలు కట్టిన వారు మన యాదవ సంఘం గ్రూపులో పెట్టండి నేను మన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మల్లు రవి దృష్టికి పై మన మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మీరందరూ ఎంతమంది డిడి కట్టింద్రు అందరం కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా కోదండపురం గ్రామానికి చెందిన శ్రీరాములు 34 మృతి చెందారు. కోదండపురం ఎస్సై కృష్ణ  దేవర వివరాల ప్రకారం ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కర్నూల్ కి వెళ్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా మృతి చెందినట్లు  తెలిపారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మెరుగైన సమాజం కోసం కవులు తమ కవిత్వం రాయాలి

### - అరసం క్యాలెండర్ ఆవిష్కరణ - మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్/నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** మెరుగైన సమాజం కోసం కవులు కవిత్వం రాయాలని , ప్రజాస్వామ్య పరిరక్షణకు ,ఉన్నతవిలువల కోసం కృషి చేయాలని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. బుధవారం పట్టణం లోని ఆయన స్వగృహంలో మంత్రి చేతుల మీదుగా (అరసం) అభ్యుదయ రచయితల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరసం జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సాహిత్యం అంటే మంచి హితమును బోధించేది అని అన్నారు. ప్రజా సాహిత్యం, ప్రజాకళలు వర్ధిల్లాలి అని, రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలు, శాస్త్రీయ, అభ్యుదయ రచనలు చేయాలని సూచించారు. ఈ సంఘం ద్వారా ప్రజలలోకి విస్తృతంగా ప్రజా సాహిత్యాన్ని  ప్రచారం చేయాలని, అదే విధంగా కొత్తగా యువతను  సాహిత్యం వైపు రావడానికి కార్యక్రమాలు కవిసమ్మేళనాలు ,సాహితీ సదస్సులు ,శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఒక మంచి సమాజం కోసం అరసం కృషి చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ తీసుకరావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్షులు కల్వకోలు మద్దిలేటి , ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సాయి శంకరాచారి , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ , జిల్లా కార్యదర్శులు డాక్టర్ గుడేలి శ్రీనయ్య , నూనె క్రాంతి కుమార్ మరియు సి.పి.ఐ.జిల్లా నాయకులు కామ్రేడ్. ఏసు ,కామ్రేడ్ లక్ష్మీ నారాయణ, యస్.టి.యు.రాష్ట్ర నాయకులు యస్. ఈశ్వర్  ,లాయర్ నిరంజన్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్ల ఎర్రవల్లి మండల కేంద్రంలో బుధ వారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు.అలాగే వివిధ శాఖల అధికారులు వారి శాఖలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథలకల యొక్క బుక్ లెట్స్,క్యాలెండర్ లను ఆవిష్కరించారు. అలాగే ప్రచార వాహనం ద్వారా లబ్ధిదారుల వీడియోలు చూపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అదనపు మేనేజర్ విక్రమ్, ఏపీఎం శోభారాణి, పంచాయతీ కార్యదర్శి విష్ణు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌనిలర్స్ మధుకృష్ణ, రవిచంద్రసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల ప్రజాప్రతినిధులతో సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. కౌకుంట్ల మండలంలో సూర్య దినపత్రిక ప్రజా ప్రతినిధులతో, పాఠకుల అభిమాను లతో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిం ది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో సుదీర్ఘ దీర్ఘకాలం నుండి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వార్త కథనాల విషయంలో చాలా వేగంగా ప్రజలకు వార్తలు అందిస్తున్న మీడియా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, దేవరకద్ర జడ్పిటిసి గాండ్ల అన్నపూర్ణ శ్రీకాంత్ , వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, ఎంపిటిసి కిష్టన్న, సూర్య దినపత్రిక విలేఖరి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే దంపతులకు పురోహితుల శ్రావణ్ వేద ఆశీర్వాదం





**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులకు వీరశైవ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో శ్రావణ్ వేద ఆశీర్వాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామం దమగ్నాపూర్ లో సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఫిబ్రవరి నెలలో వనపర్తిలో నిర్వహించే నూతన ఏడాది పంచాంగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని వారు ఎమ్మెల్యేకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాడానికి, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి, కోశాధికారి పరమేశ్ స్వామి, సభ్యులు కన్మనూర్ సురేష్ స్వామి, దమగ్నపూర్ పురోహితులు, గోపన్ పల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటి ప్రజా ప్రతినిధికి - ఆపదలో ఆదుకున్న తోటి మాజీ ప్రజా ప్రతినిధులు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల గ్రామ సర్పంచ్ కొండనొళ్ళ కృష్ణయ్యను తోటి ప్రజాప్రతినిధులు పరామర్శించి 50.000యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గ్రామ సర్పంచ్ గా రెండవ సారి గెలుపొంది గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. కృష్ణయ్య కి గత రెండు సం!!ల క్రితం బైక్ పైన వెళ్ళుతుండగా ప్రమాదం జరిగి తీవ్ర గాయాలవగా వెన్నముకకు రాడ్డు వేయడం జరిగింది. కోలుకొని ఆరోగ్యాంగా ఉండగా ఇటీవల అనుకోకుండా పిట్స్ రావడం తో శరీరంల్లో వున్నా రాడ్డు విరగడం జరిగింది. ఈరోజు హైదరాబాద్ ఓజెన్ హస్పెటల్స్‌ల్లో ఉదయం శాస్ర చికిత్స చేసి రాడ్డు తొలగించారు. శాస్ర చికిత్స కి దాదాపు 250.000ఖర్చులు అవ్వగా తోటి మాజీ ప్రజా ప్రతి నిధులు సహాయం చేయడం జరిగింది. మాజీ యం. పి. పి. శ్రీనివాస్. రుద్రారం మాజీ సర్పంచ్.లక్ష్మి కృష్ణ గౌడ్. లోకిరేవు మాజీ. సర్పంచ్ మనసాని వెంకటేష్ గుప్తా. కాకర్జాల్ మాజీ సర్పంచ్. అబ్దుల్ ఆలీ. సిద్దోటం మాజీ సర్పంచ్. నెత్తికొప్పుల. నర్సిములు. తీగల పల్లి మాజీ. సర్పంచ్. బాలకిష్టయ్య. అందరూ కృష్ణయ్యని హైదరాబాద్ ల్లో పరామర్శించి. 50.000యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ సేవలు ప్రతి ఒక్కరి కోసం







**అలంపూర్ మేజర్ న్యూస్ :** గుడ్ లైఫ్ సేవలు ప్రతి ఒక్కరి కోసమని గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శ్యాం గుంటి పేర్కొన్నారు ఐజ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి వివిధ చర్చిల్లో వి.బి.ఎస్. వాలంటీర్ల ద్వారా నిర్వహించి చిన్నారులకు దేవునితో దగ్గరగా ఎలా ఉండాలో శిక్షణలు ఇచ్చారు. అనంతరం బుధవారం భారీ ఎత్తున సుమారు పదివేల మంది చిన్నపిల్లలతో మొదటి ప్రాధాన్యత ఎవరికి ఎందుకు ఇవ్వాలి అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు మొదటి ప్రాధాన్యత దేవునికి ఇవ్వాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు లభించడమే కాకుండా సరి అయిన జీవన క్రమంలో నడిచి ఉన్నత స్థాయిలో నిలుస్తారని తెలిపారు ఈ మినిస్ట్రీస్ ద్వారా వికలాంగులకు మందులు, ట్రైసైకిల్స్, ఆహారం అందిస్తూ, పేదలకు కంటి పరీక్షలు, వైద్యం అందిస్తూ, జి ఎల్ ఎం ద్వారా పేద విద్యార్థులకు ఐజా పట్టణంలో సుమారు 2 వేల మందికి పైగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేశామని తెలిపారు. దేవునికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక, ప్రాంతాల్లో సుమారు ఒక లక్ష చిన్నారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎల్ఎం సభ్యులు టాక్ జాన్సన్, సైమన్, జాన్ డేవిడ్, శ్యాంబాబు, యుగంధర్, డేవిడ్,సుజిత్, రత్నాకర్ మరియుఐజ జీఎల్ఎం సభ్యులు పాల్గొన్నారు.

## బొక్కల పరిశ్రమను ఎత్తివేయాలి : సిపిఎం ప్రజాసంఘాల డిమాండ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ రూరల్ మండలంలోని గాజులపేట శివారు వద్ద ఉన్న బొక్కల పరిశ్రమను ఎత్తివేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్నగర్ రూరల్ మండలం గాజులపేట శివారులోని బొక్కల పరిశ్రమను వారు సందర్శించగా పరిశ్రమ ద్వారా దుర్వాసన వెదజల్లుతున్నట్లు గాజులపేట గ్రామస్తులు సీపీఐ ఎం ప్రజా సంఘాల బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకల పరిశ్రమ వల్ల నీరు కాలుష్యం, వాయు కాలుష్యం వల్ల జరిగి విపరీతమైన దుర్వాసన వెదజల్లుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బొక్కల పరిశ్రమ చుట్టూ ఉన్న రైతులు గ్రామస్తులు దీనివల్ల తీవ్రంగా ఇబ్బందులకు గుర వు తున్నారని ,వాసనను భరించలేక అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు నాయకుల దృష్టికి తెచ్చారు .పరిశ్రమ నెలకొల్పిన ఆరేడు సంవత్సరాల నుంచి చుట్టుముట్టు పొలాల రైతులు, గాజులపేట, తాటికొండ వరకు రాత్రివేళ గాలికి దుర్వాసన వెదజల్లుతుందాన్నారు.పశు కళేబరాల నుంచి ఎముకలు, పశువుల కొమ్ములు, కాళ్ల గెట్టెలు తదితర వటిని తెచ్చి పరిశ్రమలో నూనె తీస్తున్నారని. దీనివల్ల దుర్గంధం వెదజల్లుతుందన్నారు.తక్షణమే బొక్కలపరిశ్రమను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

## కలెక్టర్‌ను కలిసిన చేనేత సంఘం నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి ఎల్ సంతోష్ ను గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామలింగేశ్వర కాంళ్లే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్వాల చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులకు ఎదురవుతున్న సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలలో చేనేత కార్మికులకు అందే విధంగా చూడాలని అదేవిధంగా గద్వాల హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా గద్వాల పట్టణంలో చేనేత కార్మికులు అద్దె ఇళ్లల్లో చాలామంది ఉంటున్నారని, ప్రభుత్వం తరపున హ్యాండ్లూమ్ పార్క్ లో వర్క్ సెడ్ కం హౌస్ స్కీం ఇంప్లిమెంటేషన్ చేసి ఇల్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా హ్యాండ్లూమ్ పార్క్ స్థలంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కోట్ల రూపాయల మట్టిని అమ్ముకుని వ్యాపారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, హ్యాండ్లూమ్ పార్క్ స్థలాన్ని కాపాడే విధంగా అధికారులకు సూచించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని, హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి కొరకు అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కార్మిక సంఘం అధ్యక్షుడు చిన్ని నాగరాజు, కార్యదర్శి పగడాకుల శంకర్, నీలి శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగు పీఠాధిపతికి అయోధ్య ఆహ్వానం



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అయోధ్యలో ఈనెల 22న జరగనున్న రామ మందిరం ప్రారంభోత్సవానికి నల్లమలలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి పీఠాధిపతి, హనుమాన్ మాలాధారణ వ్యవస్థాపకులు జయరాం గురుస్వామికి ఆహ్వానం అందింది. విహెచ్ పి ప్రాంత ధర్మచార్య సంపర్క ప్రముఖ పుప్పాల వెంకటేశ్వరరావు అయోధ్య నుండి వచ్చిన ఆహ్వాన పత్రికను జయరాం గురుస్వామికి అందజేశారు. చరిత్రలో నిలిచిపోయే రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అయోధ్య నుండి ఆహ్వానం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు జయరాం గురుస్వామి తెలిపారు. ఆహ్వానం మేరకు ఈనెల 18న రాత్రి హైదరాబాద్ నుండి అయోధ్యకు బయలుదేరి వెళు న్నట్లు తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమంలో పాలుపంచుకోవడం జీవితంలో మర్చిపోలేనిదని పేర్కొన్నారు.

## కామ్రేడ్ పెరుమాండ్ల భగవంతు మృతి

### - సిపిఐ నాయకుల ఘన నివాళి



**తెలకపల్లి మేజర్ న్యూస్:** సిపిఐ మాజీ తాలూకా కార్యదర్శి కామ్రేడ్ పెరుమాండ్ల భగవంతు(90) బుధ వారం మరణించడంతో ఆయన భౌతిక దేహం పై సిపిఐ జిల్లా ,మండల నాయకులు పార్టీ జెండా ను కప్పి పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ మాట్లాడుతూ తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంనికి చెందిన పెరుమాండ్ల భగవంతు సిపిఐ తాలూకా సెక్రటరీ గా పనిచెస్తూ ఎన్నో ఉద్యమం లో పాల్గొని ఆనాటి పెద్దలు నాగయ్య గౌడ్, కామ్రేడ్ లక్ష్మయ్య చారి,గార్లు ఆనాటి నవాబ్ కూ వ్యతిరేకం గా ఎన్నో ఉద్యమాలు చేశారని పేదలకు గైరాను భూములను పంచివడం వంటి ఎన్నో కార్యక్రమలు చేశారని అన్నారు ఆయన మృతి పార్టీకి తీరంలోని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్ తోపాటు మండల పార్టీ నాయకులు, గ్రామ కార్యదర్శి బుగ్గస్వామి, సహాయ కార్యదర్శి, బిచ్చుల్, పెద్దలు రాములు, కరీం, మల్లేష్, పర్వతాలు, రాముడు, బాలకిష్టి, తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేములకు ఘన నివాళి



**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వ్యవస్థీకృత హత్యకు గురైన విద్యార్థి రోహిత్ వేముల 8వ వర్ధంతిని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధనకార్యదర్శి జే చక్రవర్తి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తా టిఎఫ్ టియు కార్యాలయంలో రోహిత్ వేముల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానం (2020) అనే అంశంపై జరిగిన చర్చ లో టి ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి, టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ మన్యంకొండ, వన్నాడ అంజన్న, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కో కన్వీనర్ మాట్లాడారు. విద్యా ప్రవేటికరణను, విద్య వ్యాపారీకరణకు ప్రోత్సహించే ఈ విద్య విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

## అప్పాజిపల్లి గ్రామ సర్పంచ్ తిరుపతమ్మకు ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డు

### - హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు ప్రజలు




**తిమ్మాజిపేట, మేజర్‌న్యూస్:** తిమ్మాజిపేట మండలం అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను వినియోగించుకొని గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను సర్పంచి అధికారుల సహకారంతో పూర్తి చేశారు. దీంతో జిల్లా ఉత్తమ సర్పంచిగా, రాష్ట్ర ఉత్తమ సర్పంచిగా అవార్డులతో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈమె సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ వారు హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు ఉన్నారు.

## ఆదర్శ యువజన సంఘంనూతన కమిటీ ఎన్నిక



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో గత పదిహేను ఏళ్లుగా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆదర్శ యూత్ నూతన కార్యవర్గం బుధవారం (అడహక్ కమిటీ) ఎన్నుకున్నట్లు నూతన కమిటీ అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ పి.రాజీవ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా రాజీవ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా యం.రమేష్ (టీచర్), ఉపాధ్యక్షునిగా పి.ప్రవీణ్, కోశాధికారిగా వార్డు సభ్యులు బి.మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా బి.గణేష్, బి.నరేష్, బి.కుమార్, బి.శివ, ప్రచార కార్యదర్శులుగా యం. ఎల్లస్వామి,పి. భాస్కర్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజీవ్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం ఆదర్శ యూత్ ద్వారా మరింత విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

## కౌకుంట్లలో ఇంటింటికి అయోధ్య రాముడి ధ్వజారోహణం





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఇంటింటికి అయోధ్య రాముడి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరాలని, రామనామ సంకీర్తనతో ప్రతి ఇల్లు మారు మ్రోగాలని ఈ విధంగా చేస్తే ప్రతి మందిరం,భవ్య మందిరం గా మారుతుందని చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు మరియు కౌకుంట్ల కిషన్ రావు, రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులో నుంచి 8 కేజీల కణితి

### - వెలికి తీసిన శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటి గ్రామానికి చెందిన అలివేలమ్మ 47 సంవత్సరాల వయస్సు గల మహిళకు ఎన్నో రోజుల నుండి విపరీతమైన కడుపు నొప్పి రక్త స్రావం తో బాధపడుతూ ఉండేది కడుపునొప్పి మరియు రక్తస్రావంతో నొప్పి భరించలేక వివిధ ఆస్పత్రులలో తిరుగుతూ ఎక్కడ చూపించుకున్న తక్కువ కాకపోవడంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య గారిని సంప్రదించగా అతను కడుపు స్కానింగ్ చేసి 20 సెం మి గర్భసంచి కణితి ఉందని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది వైద్య భాషలో దానిని ఫైబ్రాయిడ్ యుటేరస్ అని పిలుస్తారని అందులో దాదాపు 5 గడ్డలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య గారు తెలిపారు రోగికి 6 బాటిల్ల రక్తం ఎక్కించిన తర్వాత జిల్లా కేంద్రంలోని అనితా కేర్ వెల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి దాదాపు 8 కిలోల బరువు గల కణితిని విజయవంతంగా తొలగించడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు అట్టి కణితిని క్యాన్సర్ మార్పులు జరిగింది లేనిది తెలుసుకొనుటకు " పథాలోజికల్ " (%న్రూజు% )పరీక్షకు పంపించడం జరిగిందని ఇట్టి ఆపరేషన్ విజయవంతం చేయడానికి ఆరు మంది వైద్య బృందం పనిచేసినట్లు తెలిపారు ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు జనరల్ సర్జన్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య తో పాటు డాక్టర్ మాణిక్యాల మనీషా %గా+% గైనకాలజిస్ట్ డాక్టర్ మాణిక్యాల అమిత్ కుమార్ %గా+% జనరల్ సర్జన్ డాక్టర్ ఎం ప్రభు అనస్థీషియ డాక్టర్ రామకృష్ణారెడ్డి అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు అయోధ్య చరిత్రను వివరించాలి....

## - ఆర్ ఎస్ ఎస్ బాధ్యులు సామల కిరణ్, శంకరయ్య

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్య రాంమందిర్ నిర్మాణం కోసం హైందవ జాతి పై జరిగిన ఆకృత్యాలను భావితరాలకు వివరించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామల కిరణ్, విభాగ ప్రచార ప్రముఖ్ శంకరయ్య సూచించారు.అయోధ్య రామ మందిరంలో ఈనెల 22 న ప్రాణప్రతిష్ట ఘట్టం జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని ఆలయాల్లో మహత్తర కార్యక్రమాన్ని భక్తులు వీక్షించడానికి , చేపట్టాల్సిన ఏర్పాట్ల కోసం బుధవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్త పల్లిలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తిమ్మాపూర్ ఖండ ( తిమ్మాపూర్ , చిగురుమామిడి, గన్నేరువరం మండలాలు ) సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అయోధ్య లో రాముని గుడి నిర్మాణానికి ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులు, ఆలయ నిర్మాణం కోసం ఎంతోమంది చేసిన ప్రాణ త్యాగాలు , కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల యొక్క కుతంత్రాలు, అయోధ్య రామ మందిరం యొక్క పూర్తి సమాచారం , ఇతరత్రా అంశాలను జాగృతి ప్రత్యేక సంచికలో పూర్తి స్థాయిలో పొందుపరిచారనీ, సంచికను ప్రతీ ఒక్కరూ చదవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అట్టి జాగృతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు .అయోధ్య లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఈ నెల 22న ప్రతీ ఇంటిలో ఐదు అపైన దీపాలను వెలిగించి ఊరంతా దీపావళి పండుగను తలపించేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యావాహ కొండేటి బాలరాజు, సహకార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ ,పుల్లూరి రామారావు ,సందీప్,దరిపెల్లి నర్సింగారావు, ఆవుల కుమార్, వినీత్ కొంటు సంపత్, తో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన ముఖ్య కార్యకర్తలు, 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, చందుర్తి**



ఖాతాదారులు గాయత్రి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన నేతికుంట అనిల్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతా పైన ప్రమాద బీమా సౌకర్యం ఉండడంతో లక్ష రూపాయల చెక్కును బ్యాంకు ఏజీఎం , సిహెచ్ వంశీ, బ్రాంచ్ మేనేజర్ గజేంద్ర చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు వారు సేవింగ్ ఖాతా పైన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రమాద బీమా వర్తింపజేయడం అభినందనీయమన్నారు, గాయత్రి బ్యాంకు ఏటీఎం ద్వారా 24 గంటలు నగదు సేవలందించడం మంచి కార్యక్రమం అన్నారు, గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు కరస్పాండెంట్లను నియమిస్తూ సేవలందించడం కూడా మంచి కార్యక్రమం అన్నారు, ఏజీఎం వంశీ, బ్రాంచ్ మేనేజర్ గజేంద్ర లు మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటీఎం,%ఖువజూం% ద్వారా నగదు సేవలను అందించడం జరుగుతుందన్నారు,%ఖువజూం% ద్వారానే ఖాతాలు కూడా తెరవడం జరుగుతుందన్నారు, బంగారంపై గ్రాముకు 4000 రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు, గ్రామాల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్ల నియమించి అన్ని రకాల సేవలను గ్రామాలలో అందజేయడం జరుగుతుందన్నారు, బ్యాంకులో ఉచితంగా ఖాతాలను ఇవ్వడం జరుగుతుందన్నారు, గాయత్రి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**సూర్య,రాయికల్**

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి నీ అరెస్టు చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై అజయ్ తన సిబ్బంది తో యుక్తంగా రాయికల్ పట్టణం భరత మాత విగ్రహం దగ్గర ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ) మండలానికి చెందిన ఆత్రం సోనే రావు(60) ను పట్టుకొని, అతని వద్ద నుండి రూ.50,000 విలువ గల 2.03 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని,ఒక సెల్ ఫోన్ జప్తు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇటీ వల పట్టుపడిన భూపతిపూర్ కి చెందిన నిందితులకు సోనే రావు గంజాయిని విక్రయించాడని, ఇదే నేపథ్యంలో బుదవారం రోజున గంజాయి ని అమ్మటానికి సోనేరావు రాయికల్ రాగా పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.అతని పై కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తు అధికారి జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందనీ ఎస్ఐ తెలిపారు. నిందితులను చాక చక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ సాగర్, సంతోష్, ప్రశాంత్‌లను సీఐ అభినందించారని ఎస్సై తెలిపారు.



# మెడికల్ బోర్డు అన్ ఫిట్ కోసం మోసగాళ్లను నమ్మకండి

## -అత్యంత పారదర్శకంగా మెడికల్ బోర్డు ప్రక్రియ

## -కార్మికులకు ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అనారోగ్య కారణాలతో విధి నిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని, ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్ ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే వాటిని నమ్మొద్దని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులందరినీ సింగరేణి సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి అన్ ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. అన్ ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్పి తాము అన్ ఫిట్ చేయిస్తామని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని.. అలాంటి వారి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు. కార్మికుల్ని వంచిస్తున్న ఇటువంటి మోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి మోసగాళ్లపై నిఘా పెట్టాల్సిందిగా పోలీసు శాఖను కూడా అప్రమత్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఇప్పటికే సుమారు 16,000 మంది వారసులకు ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందన్నారు.

# రైస్ మిల్లర్లు గడువులోగా సిఎంఆర్ రైస్ అప్పగించాలి

## - కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**సూర్య జగిత్యాల**



రైస్ మిల్లర్లకు నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ అప్పగించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వానాకాలము 2022-23 సి ఎం ఆర్ బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లతో మాట్లాడుతూ సి ఎం ఆర్ చెల్లించుటకు ప్రభుత్వం ఈ నెల 31 గడువు నిర్దేశించినందున రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు గడువు తేదిలోగా సి ఎం ఆర్ బకాయిలు చెల్లించాలని అదేశించారు. చెల్లించని రైస్ మిల్ పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనికి సంబంధించి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారము వారి పరిధిలోని మిల్లుల నుండి సి ఎం ఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. ఎఫ్ సి ఐ అధికారులు సి ఎం ఆర్ గోడౌన్ లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలని, గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమాలీలను సమకూర్చుకోవాలని అదేశించారు.ఈ సమావేశములో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా పౌరసరఫరా అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరా సంస్థ మేనేజర్ హతీరామ్, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన స్వాగతంలో ఇద్దరు జగిత్యాల వాసుల కీలకపాత్ర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ (ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సమావేశం) లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఈనెల 15న జ్యూరిక్ విమానాశ్రయానికి చేరిన సందర్భంగా స్విట్జర్లాండ్ లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రప్రథమ అధికారిక విదేశీ పర్యటన స్వాగత కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన ఇద్దరు ప్రముఖులు మహ్మద్ ఇమ్రాన్, మంద భీంరెడ్డి లు కీలకపాత్ర పోషించారు. ఇంటా బయటా ఒకే ఊరివారు అవకాశం వస్తే తమ ఆదరాభిమానాలు ప్రదర్శించి సమన్వయంతో పనిచేస్తారు అనేదానికి ఈకార్యక్రమం నిదర్శనం. ప్రపంచంలో ముఖ్యమైన ఆర్థిక కేంద్రంగా భావించే స్విట్జర్లాండ్ లో గత 20 ఏళ్లుగా నివసిస్తున్న మహ్మద్ ఇమ్రాన్ ది జగిత్యాల పట్టణం ఖిలాగడ్డ. ఒక బహుళజాతి సంస్థలో సీనియర్ మేనేజర్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ జ్యూరిక్ లోని తెలుగు ప్రముఖులలో ఒకరు. స్థానిక స్విస్ తెలుగు ప్రవాసులతో అనుసంధానం చేస్తూ సీఎం స్వాగత కార్యక్రమం విజయవంతానికి ఆయన కృషి చేశారు. జగిత్యాలకు సమీపంలోని నాగునూరు - లచ్చక్కపేట కు చెందిన వలస వ్యవహారాల విశ్లేషకులు, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ముఖ్యమంత్రి ప్రయాణించిన విమానంలోనే ఢిల్లీ నుంచి జ్యూరిక్ కు వెళ్ళి అక్కడి ప్రవాసీయులతో కలిసి సమన్వయం చేయడంతో స్వాగత కార్యక్రమం విజయవంతమైంది. స్విట్జర్లాండ్ లోని జెనీవాలో లో జరుగనన్న ఒక అంతర్జాతీయ సదస్సులో పాల్గోనడానికి భీంరెడ్డి అక్కడికి వెళ్ళారు. ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బి.ఎం. వినోద్ కుమార్ ల ప్రోత్సాహం మేరకు తాను రేవంత్ రెడ్డి స్వాగత కార్యక్రమాన్ని సమన్వయం చేసినట్లు ఆయన తెలిపారు.



# ఆల్ఫోర్స్ ఇ-టెక్నోలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ యొక్క ఇంటరేట్ కరాటే చాంపియన్ షిప్ ఫోటీలు ఫిబ్రవరి 11న స్థానిక ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించనున్నట్లు చైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే ఫోటీల బ్రోచర్ ను చైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరిగే రాష్ట్రస్థాయి జరిగే కరాటే ఫోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఛీఫ్ ఇన్స్ట్రక్టర్ కె. వసంత్ కుమార్,ఇన్స్ట్రక్టర్లు పుల్లూరి శ్రీనివాస్, బి. ప్రవీణ్ గౌడ్, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత బందన కల్ జట్టు

**సూర్య ముస్తాబాద్**



బందనకల్ గ్రామములో గుర్రపు నారాగౌడ్ జ్ఞాపకార్థం నిర్వహించి నటువంటి మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో ముస్తాబాద్ జట్టు పై బందనకల్ జట్టు విజయం సాధించింది.

# 19న లయన్స్ క్లబ్ అధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామం లో లయన్స్ క్లబ్ అఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఇబ్రహింపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతి కార్యలయ అవరణం లో ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలని,లయన్స్ క్లబ్ సభ్యులు శిబిరం లో పాల్గొనాలని లయన్స్ క్లబ్ చైర్మన్ రంజిత్ పెర్కోన్నారు.

# 15 రోజుల్లోగా సీఎంఆర్ డెలివరీ లక్ష్యం పూర్తి చేయాలి

## - తహశీల్దార్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల

వచ్చే 15 రోజుల్లోగా సీఎంఆర్ డెలివరీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లాలోని తహసీల్దార్లను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీ వేగవంతం, భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం, ఓటు నమోదు దరఖాస్తుల పరిష్కారం సహా పలు అంశాలపై ఆర్డీఓ లు, తహశీల్దార్ లకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి %×ఱూజ% నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని తాసీల్దార్లు అన్ని రైస్ మిల్ లు రన్ అయ్యేలా మానిటర్ చేయాలని చెప్పారు. సీఎంఆర్ రోజూ వారి టార్గెట్ నిర్దేశించుకునీ టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. అనంతరం ధరణి, ఇతర భూసంబ%శీ%ధిత సమస్యలపై సమీక్షించారు. హైకోర్ట్ , ఇతర ఉన్నత న్యాయ స్థానాల పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కోర్ట్ ఆర్డర్ ప్రకారం టైమ్ లైన్ లో అర్జీలను పరిష్కరించాలని చెప్పారు.తహశీల్దార్ లు అందరూ భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. మ్యుటేషన్, సక్షేషన్ మినహా



మిగితా దరఖాస్తులు పెండింగ్లో ఉండవద్దన్నారు. అలాగే మీసేవ సర్వీసెస్ పెండింగ్ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండలాలలో కుల, ఆదాయ సర్టిఫికెట్ , తదితర సర్టిఫికేట్ లు పెండింగ్ లేకుండా రోజు వారిగా క్లియర్ చేయాలన్నారు. మీ సేవా సర్వీసెస్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను మిషన్ పరిష్కరించాలలని ఆదేశించారు.త్వరలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఫారం -6,7,8 దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో డబుల్, డూప్లికేట్, డెత్ ఓటర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఓటు నమోదుకు అర్హతగల పూర్వ విద్యార్థుల వివరాలను పాఠశాలల నుంచీ తీసుకుని వారిలో ఎవరైనా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోకుంటే వారిని వెంటనే నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఈ నెల 22 వ తేదీ తర్వాత %దీూ% నుండి తమ బూత్ పరిధిలో డూప్లికేట్ ఓటరు లు లేరనే సర్టిఫికేట్ తీసుకోనున్నందునఅర్హత గల ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు కు, ఆరోగ్యకర ఓటరు జాబితా తయారీకిఓటు హక్కు నమోదు కోసం తహసిల్దార్లు బీఎల్ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించాలని సూచించారు.ధరణీ పెండింగ్ అర్జీలను వచ్చే శనివారం లోగా పరిష్కరించాలని, సంబంధిత రిపోర్ట్ ను అందజేయాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కల్లా ఏ మండలాలలో అతి ఎక్కువ ధరణీ పెండింగ్ అర్జీలు ఉంటే సంబంధిత టాప్ 3 మండలాల తహశీల్దార్ లు సోమవారం కలెక్టరెట్ కు వచ్చి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య ,జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## శబ్ద కాలుష్యానికి కారణమైన రెండు బుల్లెట్ లు సీజ్

### - ఎస్సై. డి. సుధాకర్.

సూర్య. ఇల్లంతకుంట

బైక్ ల సైలెన్సర్ లను మార్చి శబ్ద కాలుష్యానికి కారణమైన రెండు బెల్లెట్ (రాయల్ ఎన్ఫీల్డ్ )ద్విచక్ర వాహనాలను బుధవారం సీజ్ చేసినట్లు ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. కరీంనగర్ కు చెందిన యువకుడిది,మరోటి ఇల్లంతకుంట మండలానికి చెందిన యువకులు మార్చిన సైలెన్సర్ లను తొలగించి, కంపెని సైలెన్సర్ తెప్పించి వాటికి బిగించి తర్వాత అట్టి వాహనాలను విడుదల చేయడం జరిగిందని,ఎవరైనతమ యొక్క ద్విచక్ర వాహనాలకు ఉన్న కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్లు తొలగించి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను ఏర్పాటు చేసి శ్రద్ధ కాలుష్యాన్ని సృష్టించినట్లయితే అట్టి వాహనాలను సీజ్ చేసి, వాహన చోటుకులపై కేసు నమోదు చేయడం జరుగుతుందనిఎస్సై డి సుధాకర్ హెచ్చరించారు.

## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లను కలిసిన డోర్స్ నూతన కార్యవర్గం

### -అభినందనలు తెలిపిన కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ లకు డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ఎంపికను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసియేషన్ ( డోర్స్) నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక ఇటీవలే జరిగింది. డోర్స్ ఫౌండర్ చైర్మన్ గా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ ఉండగా, డోర్స్ అధ్యక్షుడు గా జిల్లా రవాణా అధికారి వై కొండల్ రావు, జనరల్ సెక్రటరీ గా ఎ వినోద్ కుమార్, కోశాధికారిగా పిబి శ్రీనివాస చారి , ప్రచార కార్యదర్శిగా మామిండ్ల దశరథం ఎంపికయ్యారు.నూతన నియామకం అయిన డోర్స్ అధ్యక్షులు జిల్లా రవాణా అధికారి వై కొండల్ రావు, కోశాధికారిగా పిబి శ్రీనివాస చారి , జాయింట్ సెక్రటరీ బి గంగయ్య , ప్రచార కార్యదర్శులు మామిండ్ల దశరథం, భాస్కర్, కార్యవర్గ సభ్యులు లక్ష్మి రాజం లు డి ఆర్ డి ఓ నక్క శ్రీనివాస్,అదనపు డి ఆర్ డి ఓ మదన్ లు కలెక్టర్ ను కలిశారు. డోర్స్ నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## నూతన ఎస్ ఐ ని కలిసిన మండల బిఆర్ఎస్ నాయకులు

సూర్య బోయినపల్లి



బోయినపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ నాయక్ ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఎస్సై నీ కలిసిన వారిలో గుంటి శంకర్, ముద్దం రవీందర్ గౌడ్ , భీమనాథని రమేష్,నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్ , వాసాల శ్రీనివాస్, బోజ్జ ప్రభాకర్, శ్రీపతి రాజమౌళి , పేగ్గర్ల శంకరయ్య, దాసరి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల టౌన్ సి ఐ గా బాధ్యతలు స్వీకరించిన బి. రఘుపతి

సూర్య రాజన్న సిరిసిల్ల.



సిరిసిల్ల పట్టణ నూతన సీఐ గా బి రఘుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన సిఐగా బి రఘుపతి బాధ్యతలు స్వీకరించారు అంతకుముందు రఘుపతి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని క్రైమ్ బ్యూరో రికార్డ్స్ లో పనిచేశారు. పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సి.ఐ రఘుపతి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి కలవాలని, శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరించాలని కోరారు.

## హామీలు నెరవేరుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

### - మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

సూర్య. ఇల్లంతకుంట



ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలం లోని జంగారెడ్డిపల్లే గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామీ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది రోజుల్లోనే మహిళలకు బస్ లోఉచిత ప్రయాణం చేసిందన్నారు. ఎన్నికల్లో ప్రతి హామీ నెరవేర్చుతుందని తెలిపారు. రామలింగేశ్వరస్వామీ ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అనంతగిరి అన్నపూర్ణ జలాశయం,తిప్పాపూర్ గ్రామంలోని పంప్ హౌజ్, మోటార్ల పని తీరును,సర్జ్ పూల్ ను పరిశీలించిన ఆనంతరం అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఓబులపూర్ వద్ద గల మిడ్ మనేరు జలాశయంను సందర్శించి, అన్నపూర్ణ రిజర్వాయర్ కు వెళ్ళే టన్నెల్ కెనాల్ లను పరిశీలించారు.ఎంపీపీ వూట్కూరి వెంకటరమణా రెడ్డి,ఇ ఇ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

## రామలింగేశ్వరుడిని దర్శించుకున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే.

సూర్య.ఇల్లంతకుంట



మండలంలోని జంగంరెడ్డి పల్లి శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండి తులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.స్థానిక సర్పంచ్ తూంకుంట శ్రీలత నరేందర్ రెడ్డి, నాయకులు వున్నారు.

## బైండోవర్ ఉల్లంఘన, 50 వేలు జరిమానా

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం నిమ్మపల్లి(గొల్లపల్లి) గ్రామానికి చెందిన చేకూట దేవయ్య అనే వ్యక్తి బైండోవర్ ను ఉల్లంఘించినందున తహశీల్దార్ విజయప్రకాశ్ రావు రూ.50 వేలు జరిమానా విధించారు. గత సంవత్సరం సెప్టెంబర్ లో మూల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా చేకూట దేవయ్య ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కానీ దేవయ్య తన ప్రవర్తన మార్చుకోకుండా డిసెంబర్ లో మళ్లీ మూలవాగు నుండి ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు బుధవారం రూ.50 వేలు జరిమానా విధించగా ట్రెజరీలో జరిమానా చెల్లించారు. ఎవరైన బైండోవర్ నిబందనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

## కులం పేరుతో దూషించి కొట్టిన మహిళ రిమాండ్ కి తరలింపు

సూర్య వేములవాడ టౌన్



వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామ శివారులో జరిగిన ఘటన లో దళిత మహిళను కులం పేరుతో దూషించి కొట్టిన మహిళను రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. గత వారం రోజుల కింద వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామ శివారులో పత్తి ఎరుటకు మల్లారం కి చెందిన వజ్రవ్వ జోగాపూరి కి చెందిన సునీత ఇద్దరూ రాగ సునీత కులం పేరుతో దూషించి కర్రతో కొట్టగా వజ్రవ్వకు ఎడమ చేతి మీద కొట్టగా తీవ్ర గాయాలు అయ్యాయి. విచారణ జరిపి జరిగిన విషయం నిజమే అని నిరూపణ అయినందున సునీతను రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు

## వరుస దొంగతనాలతో మండలములో అయోమయం

సూర్య ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రములో మొన్నటి వరకు వరుస దొంగ తనాలతో అట్టుడికిపోయింది. బిట్ల వెంకటేష్ ఇంట్లో దొంగతనము జరిగి రెండు రోజులు కాక ముందే,చికొడ్ గ్రామములో ఎల్లమ్మ గుడిలో గల్లా పగులగొట్టి,కొత్తకొండ చంద్రగౌడ్ షాప్ లో20 వేల రూపాయలు ఎత్తు కెల్లినట్లు, గున్నాల శ్రీనివాస్,ఇంకో ఐదుగురి కల్లు కుండలు పగులగొట్టి వెళ్లారని గౌడ కులస్తులు తెలిపారు.ఇలా వరుస దొంగతనాలు జరగడము వల్ల మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## మహిళల సాధికారత పై అవగాహన.

సూర్య,రాయికల్



మండలం లోని ఇటిక్యాల గ్రామంలో గల వసుంధర మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం సభ్యులు మహిళలకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకి మిషన్ శక్తి స్కీం,మహిళా సాధికారత గురించి,181-సఖీ,1098 -చైల్డ్ హెల్ప్ లైన్, మరియు వివిధ హెల్ప్ లైన్ ల గురించి వివరించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవ్వాలని,60 సంవత్సరాల దాటిన వయవృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా,14567 నెంబర్ కు ఫోన్ చేయాలి అని సూచించారు.వికలాంగుల పింఛన్లు సదరం సర్టిఫికెట్ల కోసం, ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్న 155326 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు. అలాగే బేటి బచావో బేటి పడావో మరియు సుకన్య సమృద్ధి యోజన,బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ఫైనాన్షియల్ లిటరసీ హేమాశ్రీ ,సఖి లీగల్ అడ్వైసర్ లావణ్య, సఖి సోషల్ వర్కర్ శారద,మహిళ్లా సంఘం అధ్యక్షురాలు రాధ,లావణ్య పాల్గొన్నారు.

## ఈనెల 20, 21న ప్రత్యేక ఓటరు నమోద దినోత్సవ వేడుకలు

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జనవరి, 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జనవరి, 20, 21 శని ఆదివారం నాడు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కింద ప్రతి బి. ఎల్. ఒ తన పోలింగ్ కేంద్రంలో ఉంటారని, అక్కడ ఫారం 6 తీసుకొని లేదా ఆన్ లై న్ ద్వారా తమ పేరు ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు సైతం తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రూపొందించిన ఓటరు జాబితాలో తమ పేరు లో తప్పులు ఉన్న లేక పోలింగ్ స్టేషన్ మార్చుకోవాలని అనుకున్న ఫారం 8 ద్వారా మార్చుకోవచ్చు అని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రోజులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు మక్తల్‌కు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ రాక



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె.అరుణమ్మ రానున్నారని బిజెపి మక్తల్ పట్టణ అధ్యక్షులు బాయి కాటి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశానుసారం దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలు మరియు పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని మక్తల్ పట్టణంలోని అతిపురాతనమైన మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వచ్ఛతా అభియాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రివర్యులు డికె.అరుణ హాజరువుతున్నాయనీ కావునా భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బాయికాటి రాజశేఖర్ రెడ్డి కోరారు.

## మూడు నమ్మకాలను నమ్మవద్దండి

### - అల్లంపూర్ ఎస్సై రమేష్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మండల ప్రజలు ఎవరు మూడు నమ్మకాలను నమ్మవద్దని అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్ అన్నారు. బుధవారం రోజు ఎస్ఐ రమేష్ సూర్య విలేకరితో మాట్లాడుతూ అల్లంపూర్ మండల పరిధిలోని ఉన్న ఆయా గ్రామాలలో ప్రజలు ఎవరు కూడా మూఢనమ్మకాలను నమ్మవద్దని కొంతమంది కుటుంబంలో ఒక కుమారుడు ఉంటే అతని తల్లికి గాజులు చీర లాంటివి పెట్టాలని మండలంలో జోరుగా కొంతమంది ప్రచారం చేస్తున్నారని అలాంటి మూడు నమ్మకాలను గ్రామాలలో ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. అలాగే సైబర్ నేరాల పై బుధవారం రోజు అల్లంపూర్ లోని ప్రజలకు పోలీసుల చేత వివరించారు. ఎవరైనా తమ యొక్క ఆధార్ నెంబరు బ్యాంక్ అకౌంట్ నెంబరు లాంటి ఇతరత్రా విషయాలను ఎవరు ఫోన్ చేసినా ఎలాంటి సమాచారాలు ఇవ్వవద్దని మండల ప్రజలకు సూచించారు. ప్రజా పాలనలో ప్రజలు ఆయా గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న సంబంధిత ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ అకౌంట్ లాంటి విషయాలను కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఫోన్ చేసి మీ యొక్క బ్యాంక్ అకౌంట్ ఆధార్ నెంబరు పాన్ కార్డు నెంబరు చెప్పాలని ఫోన్ చేస్తుంటారని అలాంటి ఫోన్లకు మండలంలో ఉన్న గ్రామాల ప్రజలు ఎవరు కూడా అలాంటి ఫోన్లకు సమాధానం చెప్పవద్దని మీయొక్క పర్సనల్ నెంబర్లను ఎవరికి చెప్పకూడదని తెలిపారు. గ్రామాలలో ఎవరికైనా అత్యవసర సంఘటనలు జరిగినచో 102 నెంబర్ కు వెంటనే డయల్ చేయాలని గ్రామాల ప్రజలకు ఎస్ఐ రమేష్ తెలిపారు. అట్టి సమాచారంతో అల్లంపూర్ పోలీస్ స్టేషన్ నుండి 102 కు డయల్ చేసిన వారి ఇంటి దగ్గరకు వెంటనే వెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి

### - యువత క్రీడల్లో రాణించాలి
### - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి






**కౌకుంట్ల మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి, యువత క్రీడల్లో రాణించాలి అని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలో షేక్ అబ్దుల్ గఫార్ స్మారక క్రికెట్ టోర్నీ కార్యక్రమాన్ని, కౌకుంట్ల ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా విజేతగా దేవరకద్ర జట్టు నిలువగా, రన్నర్ గా కౌకుంట్ల జట్టు విజయం సాధించడంతో వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపిటిసి కిష్టన్న, ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్, తుమ్మల శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, కేబీఆర్ గౌడ్, శివకుమార్, తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి, పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, ఇస్రంపల్లి సర్పంచ్ శివరాజ్, రాజోలి సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, ఎంపైరింగ్స్ నరేష్, నహీద్, కౌకుంట్ల మండల ప్రజలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చెర్క్యూర్ ఈదమ్మ,మాంధాత ఉత్సవాల్లో గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ** మండలం చెరుకూరు గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినాల్లో నిర్వహించే ఈదమ్మ, మాంధాత, మాతంగి ఉత్సవాల్లో బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈదమ్మ, మాందాతలకు గోలి శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు భీమయ్య గౌడ్, మైసయ్య, ఉప సర్పంచ్ నర్సింహ, నాయకులు సత్యం, అలీలోద్దిన్, శ్రీను నాయక్, ప్రశాంత్, రాంచందర్ గౌడ్, లాలయ్య ,అంబేడ్కర్ సంఘం నాయకుడు శ్రీను, నారాయణపూర్ సర్పంచ్ అంజీ నాయక్ పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశాలు బుధవారం రోజు హైదరాబాదులోని తెలంగాణ భవన్లో అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనడం జరిగిందని సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సమీక్ష సమావేశానికి అల్లంపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకో వాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజన్న పెద్దారెడ్డి సత్యనారాయణ ఉట్కూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైయస్ షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

### - పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పానగల్ (మేజర్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన వైయస్ షర్మిల సారథ్యంలో త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పెద్దకొత్తపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు సూర్య ప్రతాప్ గౌడ్ భీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందాయని రాజశేఖర్ రెడ్డి పై ఉన్న అభిమానం ప్రస్తుతం వైయస్ షర్మిల చొరగొంటున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యమ్నయ రాజకీయ పార్టీగా కాంగ్రెస్ ఊహించని విధంగా ఎదుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ముందుకొస్తున్నారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైయస్ షర్మిలను నియమించిన ఎసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.